సంక్రాంతి పండుగకు ఏపీలో కో

అంటే కోట్లు.. కోట్ల వ్యాపారం



# బలగం TV
BALAGAM

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ బుధవారం , 14 జనవరి-2025 | balagamtv100@gmail.com | పేజీలు-4

**శుభాకాంక్షలు**

పాఠకులకు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోలాభిషులకు

బలగం టీవీ

సంక్రాంతి శుభాకాంక్షలు.

మకర సంక్రాంతి సందర్భంగా విజన్ఎక్స్‌ప్రెస్ పత్రికకు మంగళవారం సెలవు. తిరిగి బుధవారం పత్రిక వెలువడదు.

పునర్దర్శనం గురువారం.

-ఎడిటర్



# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ అభివృద్ధి

**రాజన్న అన్నదాన సత్రానికి విరాళాలు అందించండి**

**రైతంగా బాగుంటేనే అందరూ బాగుంటారు..**

**రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



బలగంటీవీ , రాజన్న సిరిసిల్ల : దేశ వ్యాప్తంగా ఎంతో చరిత్ర ఉన్నా కోరిన కోర్కెలు తీర్చి పేదల పెన్నిధి దక్షిణ కాశీ గా పేరొందిందని,77 కోట్లతో ఆలయం అభివృద్ధికి శంఖు స్థాపన చేసుకున్నామని,ఆధ్యాత్మికత ఉట్టిపడేలా రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తామని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం ఆరుద్ర నక్షత్రం పౌర్ణమి మహా పర్వదినాన సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ లు అది శ్రీనివాస్,అడ్లు రి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ ఆలయ గెస్ట్ హౌజ్ లో విలేకరుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సీజన్ లో కూడా మంచి పుష్కలమైన వర్షాలు పడి, ఆయు ఆరోగ్యాలతో పాడి పంటలతో, ప్రజలంతా సుఖ సంతోషాలతో తెలంగాణ సమాజం బాగుండాలని రాజన్న స్వామిని మొక్కుకు న్నని అన్నారు.దక్షిణ కాశీ వేములవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు కార్యక్రమాలను ప్రారంభించారని, ప్రభుత్వ విప్ ఆధి శ్రీనివాస్ తో పాటు నాది ,ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేయడమని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా విజ్ఞప్తి మేరకు అన్నదాన సత్రం భవన నిర్మాణానికి 35 కోట్లు మంజూరు చేస్తూ జీవో కూడా విడుదల చేశారని,35 కోట్లతో అన్నదాన సత్రం భవన నిర్మాణానికి టెండర్ ప్రక్రియ జరుగుతుందని,అన్నదాన సత్రం నిరంతరం జరగడానికి ట్రస్ట్ లో ఇప్పటికే 20 కోట్లు ఉన్నాయని,దానిని వంద కొట్లీ చేసే బాధ్యత జిల్లా ప్రజా ప్రతినిధులది ఈ ప్రాంత ప్రజలదని అన్నారు.అన్నదాన సత్రం కోసం మా కుటుంబ సభ్యులు ,మా అన్నదమ్ములు కలిసి 40 లక్షలు ఆ స్వామి వారి నిత్యాన్నదాన సత్రం కు విరాళం ఇస్తున్నామని,రాజరాజశ్వర స్వామి భక్తులు, డోనర్స్ ఉంటే విరాళాలు ఇవ్వాలని అన్నారు.దేవస్థానం పేరు మీద బ్యాంక్ అకౌంట్ లో రశీదులు తీసుకొని విరాళాలు ఇవ్వలని, స్థానిక శాసన సభ్యులు, ఈవో నీ కలిసి విరాళాలు ఇవ్వచ్చుఅని,ఆ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదం తో నిత్యాన్నదాన సత్రం విజయవంతం కావాలని అన్నారు. అందరూ సహకరించండి, వేములవాడ రాజన్న అన్నదాన ట్రస్ట్ కి సంబంధించి విరాళాలు ఏవి ఇచ్చిన సరే అని,రైతులు బియ్యం ,కూరగాయలు కూడా ఇవ్వచ్చు అని అన్నారు.మేము ఇద్దరం కలిసి హైదరాబాద్ లో డోనర్స్ ను కలుస్తామని అన్నారు.వేములవాడ దర్శనంలో కోడె టికెట్ ,అభిషేకం టికెట్ తీసుకొని దర్శనం చేసుకున్నామని,తిరుపతి లాగ అందరికీ ప్రత్యేక దర్శనం చేసుకో వచ్చు కానీ టికెట్ తీసుకోవాలి అని అన్నారు.బ్రేక్ దర్శనం ఆలస్యం లేకుండా త్వరత్వరగా జరుగుతుందని,మహా శివరాత్రి కి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వ విప్ ఆధి శ్రీనివాస్సమీక్షా సమావేశం నిర్వహించారని అన్నారు.శ్రీశైలం లో ఉన్న మాదిరి మ్యూజికల్ ఫౌంటెన్, వేములవాడ లో లార్డ్ శివ ఉండేలా చేస్తున్నా మని ధర్మపురి నుండి ఏసీ బస్సు స్టార్ట్ అయిందని, వేములవాడ నుండి కూడా ఏసీ బస్సు ప్రారంభిస్తామని,వేములవాడ బస్ స్టాప్ ను అభివృద్ధి చేస్తామని అన్నారు.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ వేములవాడ ఆలయ అభివృద్ధికికి ప్రభు త్వం ఏర్పడినప్పటి నుండి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవ తీసుకున్నారని అన్నా రు.నా కోరిక తిరుమల లో ఉన్న వెంగమాంబ మాదిరిగా ఇక్కడ శాశ్వత అన్నదాన సత్రం ఏర్పాటు చేయాలని, వేంటనే మంత్రి పొన్నం పట్టుబట్టి అన్నదాన సత్రం మంజూరు చెపించారని అన్నారు.ఇప్పటికే అన్నదాన సత్రం ట్రస్ట్ లో 20 కోట్లు ఉన్నాయని,అన్నదాన సత్రం భవనం నిర్మాణం కోసం ముఖ్యమంత్రి 35 కోట్లు మంజూరు చేశారని అన్నారు.ఈ సందర్భంగా మంత్రిపొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.20 కోట్లు ఉన్న అన్నదాన సత్రం ను 100 కోట్లకు పెంచుకుంటమని,దాతల విరాళాలు డిస్ ప్లే బోర్డులో వేయడం జరుగుతుందని అన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నదమ్ములు 40 లక్షలు అన్నదాన సత్రం కోసం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నని,నా తల్లి తండ్రి ,కొడుకు పేరు మీద 10 లక్షలు అన్నదాన సత్రం కి విరాళం ఇస్తున్నానని అన్నారు.హైదరాబాద్ నుండి వేములవాడ కి రెండున్నర గంటలని,భక్తులకు విజ్ఞప్తి చేస్తున్న హైదరాబాద్ ప్రజలు ఆలయాన్ని సందర్శించలని,ఒక్కరోజు ప్లాన్ చేసుకుంటే వేములవాడ ,కొండగట్టు ,ధర్మపురి దేవాలయాలు దర్శనం చేసుకోవచ్చుని అన్నారు. వేములవాడ ఆలయాన్ని టూరిజం గా కూడా అభివృద్ధి చేస్తమని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని,ఆలయ విస్తీర్ణం ,రోడ్ల విస్తీర్ణం , అన్నదాన సత్రం నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ జరుగుతుందని,ఆలయం లోకి రాగానే ఆహ్లాదకర వాతావరణం ఉండేలా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి మా ఇలవేల్పు కులదైవం అని అన్నారు.హైదరాబాద్ నుండి వచ్చే భక్తులు రాత్రి వచ్చి ఇక్కడే పడుకొని,ఉదయం దర్శనం చేసుకొని తరువాత కొండగట్టు ధర్మపురి దర్శనం చేసుకుంటారని అన్నారు.దీనిని టూరిజం కారిడార్ గా ప్రకటించాలని,కేంద్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్.. అకౌంట్లోకి రూ. 50వేలు



హైదరాబాద్- ఈపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీఎఫ్ ఖాతాదారులు 50వేల వరకు బెనిఫిట్స్ పొందే అవకాశం కల్పించింది.రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తన కస్టమర్లకు లేదా సబ్ స్క్రైబర్లకు సరైన రిటైర్మెంట్ పొదుపు ప్లాన్స్ అందిస్తుంది.ఈ ప్రయోజనం ప్రధానంగా లాయల్టీ-కమ్-లైఫ్ బెనిఫిట్ స్కీమ్ కింద లభిస్తుంది. అంటే, మీరు మీ పీఎఫ్ ఖాతాలో నిరంతరంగా కొంత కాలం పాటు క్రమం తప్పకుండా కంట్రిబ్యూషన్ చేస్తే, మీరు ఈ ప్రయోజనానికి అర్హులు అవుతారు.అయితే దీనికి కొన్ని కండిషన్స్ ఉన్నాయి.ఈ రూల్ ఒకే అకౌంట్ లో వరుసగా 20ఏళ్లు విరాళం అందించిన కస్టమర్లకు లాయల్టీ కమ్ లైఫ్ బెనిఫిట్ స్కీమ్ పొందేందుకు అర్హులు అవుతారు. ఈ ప్రయో జనం ప్రధానంగా లాయల్టీ-కమ్-లైఫ్ బెనిఫిట్ స్కీమ్ కింద లభిస్తుంది. అంటే, మీరు మీ పీఎఫ్ ఖాతాలో నిరంతరంగా కొంత కాలం పాటు క్రమం తప్పకుండా కంట్రిబ్యూషన్ చేస్తే, మీరు ఈ ప్రయోజనానికి అర్హులు అవుతారు.మీరు ఒకే పీఎఫ్ ఖాతాలో కనీసం 20 సంవత్సరాలు నిరంతరంగా కంట్రిబ్యూషన్ చేసి ఉండాలి.ఉద్యోగం మారినప్పటికీ, మీ పాత పీఎఫ్ ఖాతాలోనే కంట్రిబ్యూషన్ కొనసాగించాలి.మీ పీఎఫ్ ఖాతాను లాగిన్ చేసి, ఈ స్కీమ్ గురించి మరింత సమాచారం పొంద వచ్చు. మీకు ఏవైనా సందేహాలు ఉంటే, సమీపంలోని పీఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.ఈ ప్రయోజనం మీ ఆర్థిక భద్రతను మరింత పెంచుతుంది. భవిష్యత్తులో ఏదైనా అత్యవసర అవసరం ఏర్పడితే, ఈ నిధి మీకు ఉపయోగపడుతుంది.

# పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్ దుర్మార్గమైన చర్య

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు**



హుజూరాబాద్ : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్టు చేయడా న్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఖండించారు. కౌశిక్‌రెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణి ంచారు. పూటకో అక్రమ కేసు పెట్టడం.. రోజుకో బీఆర్ఎస్ నేతను అన్యా యంగా అరెస్టుచేయడం రేవంత్ సర్కారుకు ఓ అలవాటుగా మారిందని ధ్వజమె త్తారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తన చేతకానితనాన్ని కప్పి పుచ్చుకోవడానికే ఇలాంటి దిగజారుడు పనులకు దిగుతు న్నారని మం డిపడ్డారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేను వెనకేసుకొచ్చి, బీఆర్ఎస్ ఎమ్మె ల్యే పాడి కౌశిక్ రెడ్డిని ఏకపక్షంగా అరెస్టుచేయడం పూర్తిగా అప్రజాస్వా మికమన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో రైతురుణమాఫీని ఎగ్గొట్టి, దళితబం ధుకు పాతరేసిన కాంగ్రెస్ సర్కారును ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేకే ముఖ్యమంత్రి ఈ అణచివేత చర్యలకు దిగుతున్నార న్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన సీఎం రేవంత్ రెడ్డిపై చర్య తీసుకోవాల్సిం దిపో యి ప్రజల పక్షాన ప్రశ్నించిన కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టడమే మీ ఇంది రమ్మ రాజ్యమా ? అంటూ నిలదీశారు. పోరాటాలే ఊపిరిగా పుట్టిన గులా బీ పార్టీ నేతల ఆత్మస్థయిర్యాన్ని ఇలాంటి చిల్లర చేష్టలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ దెబ్బతీయలేదన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఆదర్శ క్లబ్ పద్మ నగర్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ నూతన పాలకవర్గానికి సన్మానం



బలగం టీవీ , తంగళ్లపల్లి తంగళ్ళపల్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి పద్మ నగర్ కు చెందిన ఆదర్శ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోర శ్రీకాంత్,ఉపాధ్యక్షులు దుబ్బాక రాజు,ప్రధాన కార్యదర్శి రెడ్డి రాజశేఖర్,కోశాధికారి గాధగోని సాగర్,సహాయ కార్యదర్శి గ్యాదన వెని మధు, సంస్కృతి కార్యదర్శి రెడ్డి దేవరాజు, లీగల్ అడ్వైజర్ వెంగళ శ్రీనివాస్,సలహాదారులు సామలగట్టు,సభ్యులు జలగం అనిల్ రావులకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆదర్శ క్లబ్ అధ్యక్షులు మోరకిరణ్,ఉపాధ్యక్షులు వేములశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, మంగళపల్లి విజయ్,కోశాధికారి,అన్నల్ దాస్ చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి,వెల్దండి శ్రీనివాస్,సాంస్కృతిక కార్యదర్శి మచ్చ శ్రీనివాస్ ,సభ్యులు కుమ్మరి కుంట్ల శ్రీహరి, ఉడుత సంతోష్, దుస రమేష్, సామల శ్రీనివాస్, వేముల బాలకిషన్, కందికట్ల ప్రభాకర్,గంగి శెట్టి మధు,బొద్దుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్

హైదరాబాద్- బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు.రెండు రోజుల క్రితం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో పాడి కౌశిక్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాడి కౌశిక్ రెడ్డి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. 'ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?' అంటూ సదరు ఎమ్మెల్యేపై కౌశిక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వు కూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది. ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్‌రెడ్డి తోసేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న



మంత్రులతో పాటు ప్రజాప్రతి నిధులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, విజయరమ ణారావులు వారించే యత్నం చేసినా కౌశిక్‌రెడ్డి వినలేదు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచి, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కారణంగానే వీరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.మరోవైపు ఎమ్మెల్యే సంజయ్‌ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సైతం తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే సంజయ్ తాను త్వరలోనే కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటానని చెప్పుకొచ్చారు.

# ఢిల్లీ పీఠం దక్కేదెవరికి

ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కౌంట్ డౌన్ కొనసాగుతోంది. మూడు ప్రధాన పార్టీలకు ఇక్కడ గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. మూడు పార్టీలు శక్తి వంచన లేకుండా గెలుపు కోసం వ్యూహ రచన చేస్తున్నాయి. తిరిగి అధికారం దక్కించుకోవటం కోసం కేజ్రీవాల్ ఇతర పార్టీల కంటే ముందుగానే రంగంలోకి దిగాయి. కాంగ్రెస్ తమకు కలిసి వస్తుందనే ధీమాతో ఉంది. కాగా, బీజేపీ మాత్రం గెలుపు ఖాయమనే విశ్వాసంతో కనిపిస్తోంది. అయితే, ఢిల్లీ ఓటర్ పల్స్ మాత్రం క్లియర్ గా ఉంది. త్రిముఖ పోరు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ సర్కార్ నుంచి అధికారం దక్కించుకునే లక్ష్యంతో బీజేపీ వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. కాంగ్రెస్ ఈ సారి ఆశలు పెంచుకుంది. ఇక్కడ పార్టీల మేనిఫెస్టోలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. మహిళలకు మూడు పార్టీలు ప్రాధాన్యత ఇచ్చాయి. ఏ పార్టీ గెలిచిన మహిళల ఖాతాల్లో నగదు జమ పైన హామీ ఇచ్చాయి. మహిళా, యువత ఓటర్లను ఆకట్టుకోవటానికి బీజేపీ - ఆప్ పోటీ పడుతున్నాయి. ఎస్సీ - దళిత ఓట్ బ్యాంక్ ను తమ వైపు తిప్పుకునేందుకు ఆప్



- కాంగ్రెస్ మధ్య పోటీ కనిపిస్తోంది. ఆ 30 నియోజకవర్గాల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 12 ఎస్?సీ రిజర్వ్‌డ్ సీట్లు, మెజారిటీ దళిత ఓట్లు ఉన్న 30 నియోజక వర్గాలు గెలుపులో కీలకంగా మారుతున్నాయి. ఈ సీట్ల పైన బీజేపీ, ఆప్, కాంగ్రెస్ దృష్టి సారించా యి. ఎస్సీ నియోజకవర్గాలు తమకు కలిసి వస్తాయని కాంగ్రెస్, ఆప్ లెక్కలు వేస్తోంది. 2015, 2020 దిల్లీ శాసనసభ ఎన్నికల్లో 12 ఎస్?సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలలో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేదు. గతంలో జరిగిన ఎన్నికల్లోనూ 2-3 సీట్లతోనే సరిపెట్టుకుంది. దీంతో ఈ సారి ఎస్?సీ రిజర్వ్‌డ్ స్థానాల్లో ఆప్, కాంగ్రెస్ ను దెబ్బ తీస్తే అధికారం తమదేన ని అంచనా వేస్తోంది. ఇందు కో సం ఏరి కోరి ఎంపిక చేసిన నేతలను రంగంలోకి దించుతోంది. ప్రచారం ముమ్మరం ఢిల్లీలో దళిత ఓటర్లు ఈ 30 నియోజకవర్గాల్లో దాదాపు 30 శాతం వరకు ఉన్నారు. ఆప్ ను ఈ 30 నియో జకవర్గాల్లో నిరోధించ కలిగితే.. తమ గెలుపు సునాయాసమని భావించిన బీజేపీ ఎస్సీ నేతల కు ఇక్కడ బాధ్యత అప్పగించింది. ప్రతీ పోలింగ్ బూత్ పరిధిలో 10 మందిని నియమించి ప్రతీ ఓటరు ను కలిసేలా ప్లాన్ చేసారు. పొరు గు రాష్ట్రాల నుంచి బీజేపీకి చెందిన ముఖ్యమైన ఎస్సీ నేతలకు బాధ్యత లు అప్పగించారు. ఎస్సీ స్వాభిమా న్ సమ్మేళన్ నిర్వహి స్తున్నారు. ఇటు కాంగ్రెస్ సైతం ఇక్కడే గురి పెట్టింది. దీంతో, మూ డు పార్టీల మధ్య సాగుతున్న త్రిము ఖ పోరులో ఢిల్లీ ఓటర్ మూడ్ పైన ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నా యి.దీంతో.. పార్టీలు తమ ప్రచా రం ముమ్మరం చేసాయి. తుది ఫలితం పైన ఆసక్తి నెలకొంది.

# తెలంగాణలో మళ్లీ మొదలైన ఎరువుల కోసం బారులు



రాజన్న సిరిసిల్ల : ఏ ముహుర్తాన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందో కానీ ఎరువుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. యూరియా కోసం సొసైటీల ఎదుట బారులు కడుతున్నారు. చెప్పులు క్యూలైన్లో పెట్టి మరీ పడిగాపులు కాస్తున్న దారుణ పరిస్థితులు నిత్య కృత్యమవుతున్నాయి. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల గుండారం గ్రామంలో ఎరువుల కోసం ఆధార్ కార్డులు లైన్‌లో పెట్టి రైతులు నిలుచున్నారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిల్చుంటే అరకొరగానే ఎరువులు ఇస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ హయాంలో సొసైటీల్లో యూరియా అవసరమైన మేర సరఫరా జరిగేదని తెలిపారు. ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన వినోద్ కుమార్



హైదరాబాద్, జనవరి 13 : హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు కారణాలు తెలుపకుండా అరెస్టు చేయడాన్ని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కౌశిక్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేస్తున్నారో?, ఏ సెక్షన్ కింద అదుపులో తీసుకున్నారో? ముందుగా చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని వినోద్ కుమార్ అన్నారు. కారణాలు ముందస్తుగా చెప్పక పోవడం రాజ్యాంగం ప్రకారం తప్పు, ఇది చట్టం ముందు నేరం అని వినోద్ కుమార్ అభిప్రాయపడ్డారు. కారణాలు ముందస్తుగా చెప్పకుండా, అకారణంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. వెంటనే కౌశిక్ రెడ్డిని విడుదల చేయాలని వినోద్ కుమార్ పోలీసులకు సూచించారు.

## గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం బలంగా ఉంది : ఆర్.కృష్ణయ్య



కాచిగూడ,జనవరి 13 : ప్రపంచంలో జరిగిన విప్లవాత్మకమైన మార్పులు మేధావులతోనే సాధ్యమైందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బీసీ జాతీ య కన్వీనర్ గుజ్జ కృష్ణ, లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాముని సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడ అభినందన్ హెూటల్‌లో రాష్ట్ర స్థాయి బీసీ లెక్చరర్స్ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ ఉద్యమం అత్యంత బలంగా ఉందని, రాను న్న కాలం బీసీ రాజ్యమేనని వెల్లడించారు. బీసీ మేధావులు బలమైన ఉద్యమం చేపడితే పాలకులు దిగివచ్చి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని పేర్కొన్నారు. బీసీలకు భిక్షం వద్దు, రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను కల్పించాలన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు బీసీ నినాదం అత్యంత బలంగా ఉందని, అందుకు రాజ్యాంగాన్ని సవరించి, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద కులాలకు గౌరవం అధికారం ద్వారానే సాధ్యమౌతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో 32 మంది జడ్జీలు ఉన్నా..అందులో ఒక్క బీసీ కూడ లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

## నిషేధిత చైనా మంజా విక్రయదారులపై 107 కేసులు



హైదరాబాద్ : జనవరి 13 : నిషేధిత చైనా మంజాలపై నగర టాస్క్‌ఫోర్స్ విభాగం, స్థానిక పోలీసులతో కలిసి నాలుగు నెలల్లో 107 కేసులు నమోదు చేసిందని టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుధీంద్ర తెలిపారు. ఈ మేరకు సోమవారం టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావు విలేకరుల సమావేశంలో వవరాలను వెల్లడించారు. సింథటిక్ నైలాన్, గ్లాస్ కోటింగ్‌తో తయారు చేసిన పతంగుల దారాలతో మనిషులతో పాటు జంతువులు, పక్షుల ప్రాణాలకు హాని జరుతుందని, ఈ నేపథ్యంలో చైనా మంజాలపై నిషేధం ఉందన్నారు. అయినా కూడా కొందరు వ్యాపారులు చైనా మంజాలను తెచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే గత అక్టోబర్ నెల నుంచి జనవరి 13వ తేదీ వరకు నగరంలోని ఏడు జోన్లలో స్థానిక పోలీసులతో కలిసి 107 కేసులు నమోదు చేసి 148ని అరెస్ట్ చేసినట్లు వివరించారు.వీరివద్ద నుంచిరూ. 90లక్షల విలువైన 7334 చైనా మంజా బబ్బిన్సనుస్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు.చైనామంజాలనుఎవరు వాడకూడదని సూచించారు.

# సంక్రాంతి పండుగకు ఏపీలో కో అంటే కోట్లు.. కోట్ల వ్యాపారం



సంక్రాంతి పండుగకు ఏపీలో కో అంటే కోట్లు.. కోట్ల వ్యాపారం జరుగనుంది. పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో వేల కోట్ల రూపాయలు చేతులు మారనున్నాయి. సంక్రాంతి పండుగ సందడి చూడాలంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాలకు వెళ్లాల్సిందే. మూడు రోజుల పండుగకు మోడుబారిన పల్లెలు కళకళలాడుతాయి. ప్రతి ఊరు సంబురంతో నిండుతుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని కోస్తాంధ్ర ప్రాంతం కోలాహలంగా ఉంటుంది. పండుగకు రెండు వారాల ముందు నుంచే సందడి నెలకొనగా ఇక పండుగ మూడు రోజులు అంబరాన్నంటేలా ఒక జాతర మాదిరి ప్రతి ఊరు ఉంటుంది. వలస వెళ్లిన ప్రతి మనిషి ఈ పండుగకు సొంతూరు వస్తుంటారు. ఈ పండుగ సమయంలో ప్రత్యేక ఆకర్షణ కోళ్ల పందాలు. సంక్రాంతి అంటేనే కోళ్ల పందాలు అనే మాదిరిగా మారిపోయింది. చిన్నాపెద్దా ఎవరైనా ఈ కోడిపందాలు తెగ ఎంజాయ్ చేస్తారు. ఇక ఈ పందాలతో పాటు కాయ్ రాజా కాయ్, పేకాట తదితర ఆటలు ప్రత్యక్షమవుతాయి. ఇక మద్యం అయితే ఏరులై పారుతుంది. మాంసం అయితే టన్నులు టన్నులు అమ్ముడవుతుంది. ఇక మహిళలు రంగవల్లులు, పిండివంటలు, ఆటాపాటలతో సందడి చేస్తుంటారు. ఇలా ఎటు చూసినా సంక్రాంతి పండుగతో ఆంధ్రప్రదేశ్ కు ప్రాణం తీసుకువస్తుంది. ఈ పండుగతో ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి అందుతుంది. గతేడాది వైసీపీ ప్రభుత్వం పండుగపై ఆంక్షలు విధించగా.. చంద్రబాబు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ నివ్వడంతో ఈసారి పండుగ సరికొత్త ఉత్సాహంతో జరుగనుంది. ఈ పండుగకు అన్నీ కలిపి రూ.3 వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని చెప్పవచ్చు. ఈ ఆదాయంలో ప్రధాన భాగం కోడిపందాలతో పాటు మద్యం విక్రయాలు సింహభాగం ఉంటాయి. కోళ్లపందాల్లో కోట్లు కోట్లు ఏపీలోని రాయలసీమ మినహా మిగతా కోస్తాంధ్ర ప్రాంతంలో సంక్రాంతి పండుగ ఆనందోత్సాహాల మధ్య జరుగుతుంది. ఉత్తరాంధ్రలో సంక్రాంతి సందడి నామమాత్రంగా ఉంటుంది. ముఖ్యంగా గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అసలైన సంక్రాంతి పండుగ వాతావరణం కనిపిస్తుంది. ఇక పండుగ సందడి చూసేందుకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల కొందరు ఆసక్తితో వస్తుంటారు. ఇక్కడ జరిగే కోడిపందాల్లో కోట్లు కోట్ల వ్యాపారం జరుగుతుంది. చిన్న బరుల్లో లక్షల్లో లావాదేవీలు జరిగితే పెద్ద బరుల్లో కోట్ల లావాదేవీలు జరుగుతుంటాయి. ఈ కోళ్ల పందాలు కొన్ని గ్రామాల మధ్య.. కొన్ని కుటుంబాల మధ్య ప్రతిష్టాత్మకంగా జరుగుతుంటాయి. పందాల్లో గెలిచేందుకు.. పరువు నిలబెట్టుకునేందుకు కోట్లు కుమ్మరించేందుకు కొందరు వెనుకాడరు. దీంతో ఏపీలో జరిగే కోళ్ల పందాల విలువ రమారమి రూ.వెయ్యి కోట్లు చెప్పుకోవచ్చు. ఒక్క గోదావరి జిల్లాలోనే రూ.500 కోట్లపైన లావాదేవీలు జరుగుతాయి.

## మంత్రి పొంగులేటి మీద తిరగబడ్డ సొంత నియోజకవర్గ ప్రజలు




ఖమ్మం, జనవరి 13 : రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రసన సెగ తగిలింది. అనర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎలా ఇచ్చారంటూ ఓ గిరిజన కుటుంబం మంత్రిని చుట్టుముట్టింది. ఈ ఘటన ఖమ్మం జిల్లాలోని సాక్షాత్తూ మంత్రి సొంత నియోజకవర్గమైన పాలేరులోనే చోటుచేసుకుంది. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం దుబ్బతండాలో డబుల్ బెడ్ రూం ఇళ్లను సోమవారం ప్రారంభించిన మంత్రి పొంగులేటి.. వాటిని లబ్ధిదారులకు అందజేశారు.అయితే, ఇళ్ల ప్రారంభ కార్యక్రమంలో అర్హుల పేర్లు తొలగించడాన్ని, అనర్హుల పేర్లు జాబితాలో వెల్లడించడాన్ని గమనించిన ఓ గిరిజన కుటుంబం వెంటనే మంత్రి ఎదుటే నిరసనకు దిగింది. అర్హుడినైన తనకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఎందుకు ఇవ్వలేదంటూ అదే తండాకు చెందిన బోడా సేవా, అతడి తల్లి, భార్య అక్కడే ఆందోళన చేపట్టారు. అర్హుల జాబితాలో నిన్న (ఆదివారం) తన పేరును ప్రకటించిన అధికారులు.. ఇవ్వాళ (సోమవారం) ఇళ్ల ప్రారంభోత్సవం నాటికి జాబితా నుంచి తన పేరును ఎందుకు తొలగించారంటూ ప్రశ్నించారు. వెంటనే మంత్రి పొంగులేటిని ఆ మహిళలు చుట్టుముట్టారు. సాగు భూములు ఉన్న వారికి కూడా ఈ 29 డబుల్ బెడ్ రూం ఇళ్లలో చోటు కల్పించారని ఫిర్యాదు చేశారు.కానీ సాగు భూమి, ఇల్లు కోల్పోయిన తమకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తమ అర్హతను పరిశీలించి తమకు ఇల్లు ఇవ్వాలని కోరారు. దీంతో సంబంధిత అధికారులపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదా రులను ఎవరు ఎంపిక చేశారని అధికారులను ప్రశ్నించారు. ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని, అర్హులకే ఇళ్లు ఇవ్వాలని సూచించారు. ఈ ఇళ్ల కేటాయింపు, లబ్ధిదారుల ఎంపికపై మరోసారి విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ డబుల్ బెడ్ రూం పథకంలో ఇళ్లు రాని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాట ఇచ్చారు.

## చమురుశుద్ధి కర్మాగారాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- పార్లమెంటరీ స్థాయీసంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు

హైదరాబాద్, జనవరి 13 : చమురుశుద్ధి కర్మాగారాల్లో మౌలికవసతులు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్పష్టంచేశారు. సోమవారం ముంబై కొలాబాలోని తాజ్ కన్వెన్షన్‌లో జరిగిన పెట్రోలి యం, సహజ వాయువుశాఖ పార్లమెంటరీ స్థాయీసంఘం సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సంఘం చైర్మన్ తటరే సునీల్ దత్తాత్రేయ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. చమురుశుద్ధి కర్మాగారాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలపై స్థాయీ సంఘం సమీక్షించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేండ్లుగా దేశ వ్యాప్తంగా చమురుశుద్ధి కర్మాగారాల్లో నెలకొన్న పరిస్థితులపై ఆరా తీశారు. పెట్రోల్, డీజిల్, సంబంధిత ఉత్పత్తులు, వంట గ్యాస్ ధరలు, రవాణా, మారెటింగ్, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలు, వినియోగదారుల అవస రాలపై సమీక్షించారు. సమావేశంలో స్థాయీ సంఘం సభ్యులతోపాటు పెట్రోలియం, సహజ వాయువు శాఖ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్, ఓఎన్జీసీ సంస్థల ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం భోగి పర్వదినం పురస్కరించుకొని అధికారులు ఎంపీ రవిచంద్రను సతరించారు.

## అధికారిక లాంఛనాలతో మందా జగన్నాథం అంత్యక్రియలు



హైదరాబాద్ : నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది.గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40 గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంపీ పదవిని త్యాగం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఆయన కుమారుడికి అలంపూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా, మందా జగన్నాథం నాగర్‌కర్నూల్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో దిగగా, విజయం వరించలేదు. అయినా కేసీఆర్ వెంటే ఉన్నారు. ఆయన సేవలను గుర్తించిన కేసీఆర్ ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ప్రతినిధిగా క్యాబినెట్ హెూదాలో రెండుసార్లు అవకాశం కల్పించారు. మందా జగన్నాథంకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మంద జగన్నాథం మృతితో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం మొత్తం శోక సంద్రంలో మునిగిపోయింది.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లల్లో మౌలిక వసతులను కల్పిస్తాం

- ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్,జనవరి13: నిజాంపేట్, బాచుపల్లిలలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లల్లో మౌలిక వసతులను కల్పిస్తా మని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. సోమవారంపేట్ బషీరాబాద్‌లోని ఎమెమ్మే క్యాంపు కార్యాలయంలో బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయాల లబ్ధిదా రులు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాచుపల్లి, నిజాంపేట్ డబు ల్ బెడ్ రూం ఇండ్ల సముదాయాల వద్ద నెలకొన్న పలు సమస్యలను తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయాల వద్ద అధికా రుల తో సమావేశాలు నిర్వహించి, మౌలిక వసతులను త్వరి తగతిన పూర్తి చేసి లబ్ధిదారులు ఇండ్లల్లోకి చేరుకునే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటికే బహదూర్‌పల్లి, డీ.పోచంపల్లి, దుండిగల్ డబుల్ బెడ్ రూం ఇండ్లలోని లబ్ధిదారులకు అన్ని వసతుల తోపాటు బస్సు సౌకర్యాన్ని కల్పించామని పేర్కొన్నారు. ఇదేవిధంగా రానున్న రోజుల్లో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్ర మం లో నిజాంపేట్‌కార్పొరేటర్‌బాలాజీనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పోస్టుల విభజన, తాజా లిస్టు



ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. నామినేటెడ్ పదవులకు రెండు కేటగిరీలుగా విభజన చేసింది. ఇప్పటికే రెండు విడతలుగా మూడు పార్టీలకు చెందిన వారికి నామినేటెడ్ పదవులు ఖరారు చేసారు. మూడో జాబితా పైన కసరత్తు తుది దశకు చేరింది. ఇదే సమయంలో పోస్టులు దక్కించుకున్న వారికి వేతనాలు ఖరారు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయం పైన పోస్టులు దక్కించుకున్న వారిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఏపీలో కూటమి ప్రభుత్వం మూడో విడత నామినేటెడ్ పదవుల లిస్టు ప్రకటనకు సిద్ధం అవుతోంది. ఈ పోస్టుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కార్పొరేషన్ ఛైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు/ బోర్డులను రెండు కేటగిరీలుగా వర్గీకరించింది. ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా యాదవ, పద్మశాలీ కార్పొరేషన్లను, రాజమండ్రి, అన్నమయ్య అ ర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లను ఎ కేటగిరిలో చేర్చారు. మిగి లిన కుల కార్పొరేషన్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను బి కేటగిరిలో చేర్చడం పట్ల పలు విమర్శలు వినవస్తున్నాయి. ఆర్ టిసి జోన్ ఛైర్మన్లను కూడా ఎ కేటగిరి కింద ప్రభుత్వం చేర్చింది. జీతా భత్యాలు ఏ కేటగిరి నామినేటెడ్ ఛైర్మన్‌కు నెలకు రూ.1.25 లక్షలుగా వేతనం నిర్ణయించారు. అలవెన్స్ లు, సహాయ సిబ్బంది నియామకం, వారి జీతభత్యాలు మొత్తమ్మీద నెలకు రూ.2,77,500 డ్రా చేసుకునే అవకాశం కల్పించింది. 'బి' కేటగిరి ఛైర్మన్లు, బోర్డు ఛైర్మన్‌లకు నెలకు వేతనంగా రూ.60 వేలుగా నిర్ణయించారు. అలవెన్స్‌లు, సిబ్బంది జీత భత్యాలతో కలిపి మొత్తమ్మీద రూ.1,93,500 నెలకు డ్రా చేసే అవకాశం ఉంది. ఎ కేటగిరిగా పేర్కొన్న విభాగాల్లో డైరెక్టర్‌గా నియమించిన వారికి నెలకు రూ.20 వేలు వేతనంగా పేర్కొంది. బి కేటగిరి డైరెక్టర్లుగా ఎంత వేతనమనే విషయంపై ప్రభుత్వం వెల్లడించాల్సి ఉంది. మూడో లిస్టు ఇదే సమయంలో మూడో విడత జాబితా పైన మూడు పార్టీల నుంచి పలువురు ఆశలు పెట్టుకు న్నారు. ఇప్పటికే ఈ లిస్టు పైన దాదాపు క్లారిటీ వచ్చింది. ఎమ్మెల్యే సీట్లు త్యాగం చేసిన వారికి ఈ లిస్టులో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మూడో లిస్టులో కుల సంఘాలతో పాటు కీలకమైన ఆర్‌టిఐ ఛైర్మన్లు, ఎపిపిఎస్‌సి డైరెక్టర్లు, ప్రెస్ అకాడమీ, ఎస్‌విబిసి ఛానెల్ ఛైర్మన్, డిజిటల్ కార్పొరేషన్ తో సహా పలు సంస్థల డైరెక్టర్లను ఖరారు చేయనున్నారు. సంక్రాంతి వేళ ఈ జాబితా విడుదల చేస్తారని తొలుత భావించినా.. మరి కొంత సమయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వుల్లో ఏ , బీ కేటగిరీ వారీగా సంస్థలు- పోస్టుల గురించి ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.

# కూటమి సర్కార్ కి రిటైర్మెంట్ గండం ?



హైదరాబాద్–కొద్ది నెలలలో వీరిలో అత్యధికులు రిటైర్ అయిపోతారు అని అంటున్నారు. ఏపీ లో ప్రభుత్వ ఉద్యోగులు ఆరు లక్షల దాకా ఉంటే అందులో ఈ సంఖ్య 12 శాతం అన్న మాట. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు పడుతోంది అన్నది తెలిసిందే. ప్రతీ మంగళవారం రిజర్వ్ బ్యాంక్ కి వెళ్ళి సెక్యూరిటీ బాండ్లను తాకట్టు పెట్టి మరీ అప్పులు తెచ్చుకునే పరిస్థితి ఉంది. గడచిన ఏడు నెలలుగా ఇదే జరుగుతోంది. ఈ అప్పు ఎంత అంటే వైసీపీ నేతలు అయితే లక్ష కోట్లు అంటున్నారు. కానీ కనీసంగా డెబ్బై వేల పై దాటి ఉంటుందని సర్కార్ వైపు నుంచి వినిపిస్తున్న మాట. దిలా ఉంటే అప్పులు బడ్జెట్ లో పలు రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించాలనుకున్నా వీలు కాని పరిస్థితి. అలాగే కేటాయించినా నిధులు విడుదల చేసేందుకు ఆస్కారం లేకపోవడం అభివృద్ధి మౌలిక సదుపాయాలకు సైతం నిధులు వెచ్చించలేని పరిస్థితి ఉంది. ఇక గత ప్రభుత్వం తెచ్చిన అప్పుల మీద వడ్డీలు ప్రతీ నెలా చివరి శుక్రవా రం నేరుగా ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెల్లించాలని డిమాండ్లుగా వస్తున్నాయి. ఇలా చాలా ఆర్థిక ఇబ్బందులతో ఏపీ ప్రభుత్వం ఉంది. అంతే కాదు సంక్షేమ పథకాలను సైతం కొత్తవాటిని ప్రకటించలేని దుస్థితి ఉంది. ఇలాంటి నేపథ్యంలో సంపద సృష్టి అన్నది ఒక్క రోజులో అయ్యేది కాదు అది మెల్లగా జరిగే ప్రక్రియ. మరి అంతవరకూ ఏమిటి అంటే ఇలాగే సాగాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలో మరో గండం ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని పొంచి ఉందని అంటున్నారు. ఏంటంటే ఏకంగా ఈ ఏడాది నలభై నుంచి యాభై వేల పై చిలుకు ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ చేయనున్నారు కొద్ది నెలలలో వీరిలో అత్యధికులు రిటైర్ అయిపోతారు అని అంటున్నారు. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులు ఆరు లక్షల దాకా ఉంటే అందులో ఈ సంఖ్య 12 శాతం అన్న మాట. ఈ అర లక్ష ఉద్యోగులలో ఒక్క పంచాయతీ రాజ్ శాఖలోనే నలభై వేల మంది దాకా ఉద్యోగులు రిటైర్ అవుతారు అని ప్రచారం అయితే సాగుతోంది. వీరంతా జగన్ ప్రభుత్వం అప్పట్లో అంటే 2022లో 60 ఏళ్ళ పదవీ విరమణ వయసుని ఏకంగా 62కి పెంచిన తరువాత ఈ రోజు దాకా కొనసాగుతున్న వారే అని అంటున్నారు. జగన్ ప్రభుత్వం కరోనా సంక్షోభం ఎదుర్కొంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వేళ అప్పట్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ చేస్తారు అని వార్తలు వచ్చాయి. అయితే వారు కోరుకున్నారో లేదో తెలియదు కానీ నాటి ప్రభుత్వం మరో రెండేళ్ల పాటు పదవీ విరమణ వయసుని పొడిగిస్తున్నట్లుగా ప్రకటించింది. ఆ విధంగా రిటైర్మెంట్ గండం నుంచి తప్పించుకుంది. ఎందుకంటే ప్రభుత్వ ఉద్యోగులు ఒకేసారి వేలల్లో రిటైర్ అయిత వారికి వచ్చే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్నీ కూడా కలిపి కూడితే వందల కోట్ల రూపాయలు ఒకేసారి వారికి ఇవ్వాల్సి ఉంటుంది. ఆ బాధ నుంచి తప్పించుకోవడానికి ఒకసారి 58 నుంచి 60గా పదవీ విరమణ వయసు పెంచారు. మరోసారి అది కాస్తా 62కి చేశారు. అయితే ఇపుడు ఏమి చేస్తారు అన్నదే చర్చగా ఉంది. మరో ఏడాది పొడిగిస్తారా లేక రిటైర్ అయిన వారికి బెనిఫిట్స్ కోసం వందల వేల కోట్లు అప్పు చేసి అయినా చెల్లిస్తారా అన్నది చర్చగా సాగుతోంది. చూడాలి మరి ఈ ప్రచారంలో ఎంత నిజం ఉందో ఏమి జరుగుతుందో.

## రేషన్ కార్డులు రూపు మారుస్తున్న బాబు

హైదరాబాద్– ప్రభుత్వం అయితే రేషన్ కార్డులను కూటమి ప్రభుత్వం తాను అధి కారంలోకి వచ్చిన వెంటనే మార్చాలని చూ సినా ఏవో ఆటంకాలు వస్తున్నాయి. ఏపీ లో చంద్రబాబు ప్రభుత్వం రేషన్ కార్డుల రూపు రేఖలను సమూలంగా మారుతోం ది. ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో అధికారం లోకి వచ్చి ఏడు నెలలు పూర్తి చేసుకుంది. అయితే ఈ రోజుకీ వైసీపీ ప్రభుతంలోని రేషన్ కార్డులనే ఉపయోగి స్తున్నారు. ఆ కార్డుల మీద నాటి సీఎం జగన్ ఫోటో ముద్రించి ఉంది. అయితే రేషన్ కార్డులను



కూటమి ప్రభుత్వం తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మార్చాలని చూసినా ఏవో ఆటంకాలు వస్తున్నా యి. 2024 డిసెంబర్ లోగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని అనుకున్నారు. కానీ ఈలోగా రెవి న్యూ సదస్సులు ఏపీలో అంతటా నెలా పదిహేను రోజుల పాటు నిర్వహించ డంతో సిబ్బందికి తీరిన లేక రేషన్ కార్డుల వ్యవహారం వెనక్కి వెళ్ళింది. ఇపుడు మళ్లీ ఈ వైపుగా ప్రభుత్వం చూస్తోంది. సాధ్యమైనంత తొందరలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం అలాగే పాత కార్డులలో భోగస్ కార్డులను ఏరివేయడంతో ఏపీలో రేషన్ కార్డులు అసలైన అర్హులకే పూర్తి స్థాయిలో అందించాలని చూస్తోంది. ఈ రోజున రేషన్ కార్డునే ప్రమాణంగా తీసుకుని అన్ని రకాలైన కార్యక్రమాలు చేస్తున్నారు. సంక్షేమ పథకాలు కూడా రేషన్ కార్డులనే అర్హతగా తీసుకుని అందిస్తున్నారు. దాంతో చాలా పకడ్బందీగా రేషన్ కార్డులను జారీ చేయాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే రేషన్ కార్డులను క్యూ ఆర్ కోడ్ లో రూపొందిస్తున్నారని అంటున్నారు. క్రెడిట్ కార్డుని పోలి ఉండేలా దీనిని డిజైన్ చేయించారు అని తెలుస్తోంది. ఇక కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు మార్పు చేర్పులో కోసం అలాగే కొత్తగా కార్డులు అప్లై చేయడానికి కూడా వీలు కల్పించేందుకు నిర్ణయిం చారు. జనవరి చివరి వారంలో కానీ ఫిబ్రవరి మొదటి వారంలో కానీ ఆన్ లైన్ పోర్టల్ ని ఏర్పాటు చేసి కొత్త కార్డుల దరఖాస్తు దాని నుంచి స్వీకరిస్తారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే ఏపీలో ఒక కోటీ నలభై ఎనిమిది లక్షల తెల్ల కార్డులు ఉన్నాయి. కొత్తగా మరో రెండు లక్షల కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దాంతో కోటిన్నర కార్డులు ఏపీలో ఉంటాయని అంటున్నారు. ఈ కొత్త కార్డులలో విశేషం ఏమిటంటే స్కాన్ చేస్తే మొత్తం కుటుంబాల వివరాలు అన్నీ కనిపిస్తాయి. ఆకర్షణీయంగానే కాకుండా ఏ రంగులూ లేకుండా ఎవరి ముద్ర లేకుండా ఈ కొత్త కార్డులు ఉంటాయని అంటున్నారు. మొత్తానికి కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని కొత్త కార్డుల జారీకి రంగం సిద్ధం చేస్తోంది అని అంటున్నారు.

## పండగ సీజన్‌లో సికింద్రాబాద్- విశాఖ వందే భారత్‌పై ఆ నిర్ణయం

హైదరాబాద్ : రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి ఇప్పుడిప్పుడే మొదలవుతోంది. తెలుగు లోగిళ్లల్లో సంక్రాంతి పండగ సందడి నెలకొంటోంది. ఇంటి ముందు రంగవల్లులు, కోడిపందేలు, గంగిరెద్దుల ఆటలతో వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణల్లో పండగ కోలాహలం ఏర్పడుతోంది. వందే భారత్ డిమాండ్.. దేశవ్యాప్తంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల సంఖ్య మరింత పెరుగుతోంది. పండగ సీజన్‌లో ప్రయాణికుల తాకిడి అధికమైంది. ఈ సెమీ హైస్పీడ్ రైళ్ల సర్వీసులను కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ప్రయాణికులకు మరింత చేరువ చేస్తోంది. కొత్త కొత్త మార్గాల్లో వాటిని నడిపిస్తోంది. ధర అధికమే అయిన ప్పటికీ.. సాధారణ రైళ్లతో పోల్చుకుంటే టికెట్ ధర అధికమే అయినప్పటికీ– త్వరితగతిన గమ్యస్థానాలకు చేరడానికి వందే భారత్‌ను ఆశ్రయిస్తోన్నారు ప్రయాణికులు. ప్రజల నుంచి వీటికి లభిస్తోన్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వీటి సంఖ్యను మరింత పెంచుతోంది. కోచ్‌ల సంఖ్య పెంపు.. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీ, వారి నుంచి అందుతోన్న విజ్ఞప్తులకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. సికింద్రాబాద్– విశాఖపట్నం–సికింద్రాబాద్ మధ్య నడిస్తోన్న 20707/20708 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌ల సంఖ్యను రెట్టింపు చేశారు. 20707 సర్వీస్‌కు 145శాతం,20708సర్వీస్‌కు 159శాతం మేర ఆక్యుపెన్సీ ఉంటోంది. సీటింగ్ కెపాసిటీ పెంపు ఇలా.. ప్రస్తుతం నంబర్ 20707/20708 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కోచ్‌ల సంఖ్య ఎనిమిది మాత్రమే. సీటింగ్ సామర్థ్యం 530. రద్దీ వల్ల దీన్ని రెట్టింపు చేశారు. కోచ్‌ల సంఖ్యనుఎనిమిది నుంచి16కు పెంచారు.సీటింగ్ సామర్థ్యం 530 నుంచి 1,128కి పెరిగింది. ఇప్పటివరకు ఏడు చైర్ కార్, ఒక ఎగ్జిక్యూటివ్ క్లాస్ ఉండే ఈ రైలులో ఇక 14 ఛైర్‌కార్, రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లు అందుబాటులోకి రానున్నాయి.నుంచి.. పెరిగిన కోచ్‌లతో కూడిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసు సోమవారం నుంచిఅంటే ఈనెల13వ తేదీ నుంచి అందుబాటులోకిరానుంది.దీనివల్ల ఇందులో ప్రయాణించే వారి సంఖ్యా రెట్టింపు అవుతు ందని, మరింతమందినిఒకేసారివారిగమ్యస్థానాలకు చేరవేయడానికి వీలవుతుందని అధికారులు చెప్పారు.

# అందులో చంద్రబాబును మించిపోయిన పవన్ కళ్యాణ్

## వైసీపీ సంచలనం!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలనలో దూసుకుపోతుందని, కేంద్రం కూడా ఏపీ అభివృద్ధికి అనేక విధాలుగా సహకరిస్తుందని ఎన్డీఏ కూటమి నేతలు, మంత్రులు చెబుతున్నారు. ఆరు నెలల ఎన్డీఏ పాలనలో పంచాయతీరాజ్ శాఖ అనేక మైలురా ళ్లను దాటిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేసిన వైసీపీ ఇక ఈ నేపథ్యంలో వైసిపి పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తూ షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. ట్విట్టర్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను విమర్శించింది. గోరంతను కొండంతగా చేసి చూపించడంలే సీఎం చంద్రబాబుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మించిపోయారని వైసీపీ ఎక్స్ లో పేర్కొంది. గత ఐదేళ్ల పాలనలో ఏపీ పంచాయతీరాజ్ శాఖ కింద కేవలం 1800 కిలోమీటర్లు మాత్రమే సిసి రోడ్లు నిర్మించారని పేర్కొంది. ఆ పెన్షనర్లకు చంద్రబాబు షాక్–ఏకంగా 70 శాతం అవుట్.. !" పవన్ కళ్యాణ్ గురువును మించిన శిష్యుడయ్యాడని సెటైర్లు



కానీ 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే 3750 కిలోమీటర్ల సిసి రోడ్లను నిర్మించారని పవన్ కళ్యాణ్ చేసిన ట్వీట్ ను ఉటంకిస్తూ టార్గెట్ చేసిన వైసిపి అబద్ధాలు, అసత్యాలను ప్రచారం చేయడంలో పవన్ కళ్యాణ్ గురువును మించిన శిష్యుడయ్యాడని సెటైర్లు వేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న రోడ్లలో గుంటలను పూడ్చడమే కానీ కొత్త రోడ్లు వేసింది మాత్రం లేదని పేర్కొన్నారు. కొత్త రోడ్ల నిర్మాణ బాధ్యతల నుంచి ప్రభుత్వం పూర్తిగా తప్పుకుంది ఇక రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పూడ్చటానికి ఖర్చు చేసింది 860 కోట్ల రూపాయలు మాత్రమేనని, ఇక కొత్త రోడ్ల నిర్మాణం ఎప్పుడు జరిగిందో చెప్పాలని ప్రశ్నించారు. కొత్త రోడ్ల నిర్మాణ బాధ్యతల నుంచి ప్రభుత్వం పూర్తిగా తప్పుకుందని పిపిపి విధానంలోనే కొత్త రోడ్లను వేస్తామని ప్రకటించి వాహనదారుల నుండి భారీగా టోల్ ఫీజులు బాదేందుకు రంగం సిద్ధం చేసుకుందని వైసిపి పేర్కొంది. పవన్ కళ్యాణ్ వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది ఇక టిడిపి పెద్దలు కాంట్రాక్టర్లుగా మారతారని టోల్ వసూలు చేస్తారని ఆరోపించింది. గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరం కోవిడ్ తో ఇబ్బంది పడ్డామని ఆ తర్వాత నాలుగేళ్ల కాలంలో 43 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి రోడ్లను నిర్మించామని పేర్కొంది. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది అంటూ వైసీపీ ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేసింది.

# చంద్రబాబు కొత్త కాన్సెప్ట్

సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి, దేశవిదేశాల నుంచి జన్మభూమికి వచ్చి బంధుమిత్రులతో సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలను తెలియజేశారు. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలని ఆకాంక్షించారు. పబ్లిక్ –ప్రైవేట్– పీపుల్–పార్ట్‌నర్‌షిప్ ఆర్థిక అసమానతలు తొలగిపోయి, సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని తాను మనస్ఫూర్తిగా నమ్ముతున్నానని అన్నారు. ఇందులో భాగంగా తాను ప్రతిపాదించిన P4 (పబ్లిక్ –ప్రైవేట్– పీపుల్–పార్ట్‌నర్‌షిప్) విధానంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఆదాయం, ఆనంద ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యం, ఆదాయం, ఆనంద ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుందామని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1995లో తాను పబ్లిక్–ప్రైవేట్–పార్ట్‌నర్‌షిప్‌ను ప్రతిపాదించానని గుర్తు చేశారు. దీనివల్ల సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు కూడా ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, గ్లోబల్ సిటిజన్‌గా, గ్లోబల్ లీడర్లు అవుతున్నారని చెప్పారు. ఆ పెన్షనర్లకు చంద్రబాబు షాక్–ఏకంగా 70 శాతం అవుట్.. !" విద్య, వైద్యం, పౌష్టికాహారం.. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే మగ్గుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఏపీలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలో ఉన్నారని చెప్పారు. వారికి విద్య, వైద్యం, పౌష్టికాహారం, మంచినీరు.. వంటి కనీస అవసరాలకు కూడా నోచుకో లేకపోతున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పీ4 విధాన పత్రం.. ఈ పరిస్థితిని సమూలంగా మార్చేయడానికి, సమాజాన్ని శక్తిమంతంగా తీర్చిదిద్దడానికి పీ4



విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తోన్నానని చంద్రబాబు పేర్కొన్నారు. అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు.. అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వాలని కోరుతున్నానని అన్నారు. సమాజానికి తమవంతు తిరిగి ఇవ్వాలి.. పేద వర్గాల చదువులు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యం పెంచుకోవడానికి సహకరిస్తే ఆయా కుటుంబాలు అన్ని రకాలుగా నిలబడతాయని చంద్రబాబు చెప్పారు. సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆయా రంగాల్లో అగ్రస్థానాలకు చేరుకున్న వాళ్లు చాలామంది ఉన్నారని, వాళ్లంతా సమాజానికి తమవంతు తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## సంక్రాంతికి వందేభారత్ రైలుపై ప్రయాణికులకు శుభవార్త!

భారతీయ రైల్వే సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు రైళ్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇక సంక్రాంతి పండుగ తెలుగు రాష్ట్రాలలో పెద్ద పండుగ కావడంతో ఈ పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో పలు ప్రత్యేక రైళ్ళు నడుస్తున్నాయి .దక్షిణ మధ్య రైల్వే సంక్రాంతి పండుగ సందర్భంగా 158 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. సంక్రాంతి పండుగకు 366 ప్రత్యేక రైళ్ళు ప్రయాణీకుల సౌకర్యం కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పౌర సంబంధాల అధికారి శ్రీధర్ చెప్పారు. విశాఖపట్నం – సికింద్రాబాద్ వందే భారత్ రైలు కు అదనపు బోగీలను జత చేస్తున్నట్టు, సాధారణ ప్రయాణీకుల కోసం పెద్ద సంఖ్యలో జన సాధారణ రైళ్ళను నడుపుతున్నట్లు చెప్పారు. పొరుగు డివిజన్లు కూడా కలుపుకొని మొత్తం 366 ప్రత్యేక రైళ్ళు నడుపుతున్నట్టు తెలిపారు. విశాఖ– సికిందరాబాద్ వందే భారత్ రైలుకు అదనపు బోగీలు తెలుగు రాష్ట్రాలలో వివిధ స్టేషన్లకు, కోల్ కత్తా, చెన్నై, బరంపూర్ లాంటి దూర ప్రాంతాలకు ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే సికింద్రాబాద్ – విశాఖపట్నం, విశాఖ– సికింద్రాబాద్ మార్గంలో నడుస్తున్న రెండో వందే భారత్ రైలుకు బోగీల సంఖ్యను రెట్టింపు చేస్తున్నట్టు దక్షిణమధ్య రైల్వే తాజాగా ప్రకటించింది. ప్రస్తుతం ఎనిమిది బోగీలతో నడుస్తున్న వందేభారత్ 20707/20708 రైలు ఈనెల 13వతేదీ నుంచి 16 బోగీలతో నడుస్తాయని వెల్లడించింది. వందే భారత్ సంక్రాంతికి ఎక్కువ ప్రయాణికులకు సేవలు ఇక గత సంవత్సరం మార్చి 12వ తేదీన ప్రారంభమైన ఈ వందే భారత్ కు 7 చైర్ కార్ లు, ఒక ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీ ఉండగా, తాజాగా ఆ సంఖ్య 14 చైర్ కార్లు, రెండు ఎగ్జిక్యూటివ్



క్లాస్ కోచ్ లకు చేరింది. కొత్తగా బోగీలు యాడ్ కావడంతో ఈ రైలు ఇకపై దాదాపు ఒక వెయ్యి 130 మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేర్చనుంది. వందే భారత్ ప్రస్తుత కూర్పుతో ప్రయాణికులకు బెనిఫిట్ ఇప్పటివరకు 530 మంది వందే భారత్ లో ప్రయాణాలు చేస్తుండగా, ప్రస్తుత కూర్పు డబల్ ప్రయోజనాన్ని చేకూర్చనుంది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళుతున్న వందే భారత్ ఎక్స్ప్రెస్ కు సగటున 145% ఆక్యుపెన్సి ఉండగా, విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వస్తున్న వందే భారత్ కు 159%ఆక్యుపెన్సి ఉంది. మొత్తంగా సంక్రాంతి పండుగ వేళ ప్రయాణికుల కోసం పలు నిర్ణయాలు తీసుకుంటున్న రైల్వే తెలుగు రాష్ట్రాల ప్రజలు అందరికీ శుభవార్త చెప్పింది.

## వారి ఖాతాలో నెలకు ఐదు వేల రూపాయలు కేంద్రం శుభవార్త!



హైదరాబాద్– భారతదేశంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఇదే క్రమంలో యువతలో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడానికి కేంద్రం తీసుకువచ్చిన వినూత్న పథకం ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం ద్వారా ప్రయత్నాలు సాగిస్తోంది. కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ ద్వారా రాబోయే 5సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా యువత ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు మోదీ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను, 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించింది. ఇంటర్న్ షిప్ పథకానికి అర్హతలు ఇవే 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉన్నాయి. ఇంటర్న్‌షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయి. విద్యార్హతల విషయానికొస్తే ఇంటర్న్షిప్ స్కీమ్ కు అర్హత సాధించడానికి,దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి .ఐటిఐ నుండి సర్టిఫికేట్,పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఈ పథకం వర్తించే వారికి బీమా కవరేజీ ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్ లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఇందులో ఇంటర్న్ షిప్ పొందేవారికి భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత,ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్‌లో నమోదు చేసుకోవాలి. నెలకు 5 వేల రూపాయలు https://pminternship.mca.gov.in/ వెబ్సైట్ ద్వారా ఈ ఇంటర్న్షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని,ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారు. అలాగే ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారు. ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం జనవరి 10వ తేదీన ప్రారంభమైంది. జనవరి 21వ తేది దీనికి ఆఖరు తేదీ.21–24 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు. మరెందుకాలస్యం ఆర్హతలు ఉన్నవారు ట్రై చెయ్యండి.

## ఉక్కులో ఉద్వాసన పర్వం..ఇంతే సంగతులు ?

హైదరాబాద్– ఇపుడు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ విషయంలో మరో అడుగు ముందుకేసి నట్లుగా కనిపి స్తోంది అంటున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణం మీద ఒక్క మాట కూడా చెప్పకుండానే విశాఖ సభను ప్రధాని నరేంద్ర మోడీ ముగించేశారు అని ఉక్కు కార్మిక సంఘాలు ఆందోళన చేసినంత సమయం పట్టలేదు. ఇపుడు విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ విషయంలో మరో అడుగు ముం దుకేసి నట్లుగా కనిపిస్తోంది అంటున్నారు. ఉక్కులో ఉద్వాసన పర్వానికి తెర తీశారు అని అంటున్నారు. 15 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకుని 45 ఏళ్లు పైదాటిన వారు స్వచ్ఛంద పదవీ విరమణ చేయవచ్చునని యాజమాన్యం తాజాగా ఒక నోటీసు విడుదల చేయడంతో ఉక్కు కార్మిక లోకం సలసలా మండిపో తోంది. అంతే కాదు 2026 జనవరి నాటికి పదవీ విరమణ చేసే వారు కూడా వీఆర్ ఎస్ కి అర్హులే అని నోటీసులో పేర్కొంది. బీసీసీఐ అల్టిమేటం విశాఖ ఉక్కులో పర్మనెంట్ ఉద్యోగులను పెద్ద ఎత్తున తొలగించాలనే ఈ వీఆర్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టారు అని అంటున్నారు. విశాఖ ఉక్కులో వీఆర్ఎస్ ద్వారా వేలాది మందిని ఇంటికి సాగనంపడం ద్వారా ఉక్కు భారాన్ని తగ్గించుకోవడం అదే సమయంలో ప్రైవేటీకరణకు మార్గాలను వేయడం జరుగుతోంది అని అంటున్నారు. విశాఖ ఉక్కులో ఇప్పటికే పెద్ద ఎత్తున వేలాది మంది ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. అలా రిటైర్ అయిన వారి పోస్టులు ఖాళీగానే ఉన్నాయని భర్తీ చేయలేదని కార్మిక నేతలు అంటున్నారు. దాంతో పని భారం ఒత్తిడి ఒక వైపు పెరిగిపోతూంటే మరో వైపు పనిలో నాణ్యత తగ్గిపోతోంది అని అంటోంది. కొత్తగా ఉద్యోగా లను నియమించాల్సింది పోయి ఇపుడు వీఆర్ఎస్ పథకాన్ని తీసుకుని రావడం వెనక ప్రైవేటీకరణ కుట్ర ఉం దని అంటున్నారు. ఉక్కులో శాశ్వత ఉద్యోగులను తొలగించుకుంటే రానున్న రోజులలో విశాఖ ఉక్కుని పూర్తిగా ప్రైవేట్ పరం చేసేందుకు మార్గం సుగమం అవుతుంది అన్నదే ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే మూడవసారి నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక తొలిసారి విశాఖ వస్తున్నారని ఆయన విశాఖ ఉక్కు మీద స్పష్టమైన నమ్మకమైన మాట ఒకటి చెబుతారు అని కార్మిక లోకం భారీ ఆశలు



పెట్టుకుంది. అయితే కూటమి నేతలు ఎవరూ కనీస మాత్రంగా ఉక్కు విషయం గురించి ప్రస్తావించకపోవడం తోనే ఉక్కు జాతకం అర్థం అయింది అని అంటున్నారు. విశాఖ ఉక్కు విషయంలో గట్టిగా పోరాటం చేస్తున్నది ఒక్క వామపక్ష పార్టీలే తప్ప మరేవీ కావని అంటున్నారు. అందరూ కలసి విశాఖ ఉక్కు గొంతు నొక్కేస్తున్నారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న మాటలు పూర్తిగా నీటి మూటలు అవుతున్న నేపథ్యం ఉందని అంటున్నారు. విశాఖ ఉక్కుని ఈ సమయంలో కాపాడుకోవాలీ అంటే ప్రజలంతా ఉవ్వెత్తున తెలంగాణా రాష్ట్రం కోసం ఉద్యమించిన తీరున ఉద్యమించడం మినహా మరో మార్గం లేదని అంటున్నారు.

# పభాష్ అభిమానులకు షాకింగ్ న్యూస్..!

### ఏప్రిల్‌లో 'రాజా సాబ్' వచ్చేది డౌటే..!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న చిత్రం 'ది రాజా సాబ్'. ఈ మూ వీకి మారుతి దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకం పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి కీలక అప్ డేట్ ఒకటి టాలీవుడ్‌లో చక్కర్లు కొడుతున్నది. వాస్త వానికి ఈ ది రాజా సాబ్ మూవీని ఏప్రిల్ 10న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం సినిమా విడుదల వాయిదా పడినట్లు తెలు స్తున్నది. ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న వ్యక్తి ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. కల్కి ఏడీ 2898 ఏడీ తర్వాత ప్రభాస్ నటిస్తున్న చిత్రంపై భారీగానే అంచనాలున్నాయి. ది రాజా సాబ్ సినిమా వాయిదా పడిందన్న సమాచారంతో ప్రభాస్ అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ప్రస్తుతం, మూవీని రిలీజ్ వాయిదాపడిందని.. త్వరలోనే కొత్త తేదీని ప్రకటించనున్నట్లు సదరు వ్యక్తి తెలిపారు. రిలీజ్ వాయిదాకు కారణాలు మాత్రం ఆయన వెల్లడించలేదు. అయితే, సంక్రాంతి సందర్భంగా మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ కానుందని పేర్కొన్నారు. ఈ మూవీలో బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్రలో నటిస్తుండగా.. మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. మాళవికా మోహనన్‌కు తెలుగులో ఇదే తొలి చిత్రం కావడం విశేషం. రాజా సాబ్ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

# అప్పటివరకు సినిమాలకు దూరం..

## నటుడు అజిత్ షాకింగ్ నిర్ణయం

హైదరాబాద్– తమిళ అగ్ర నటుడు అజిత్ తన అభిమానులకు షాక్ ఇచ్చాడు. తాను రేస్ పోటీలు పూర్తయ్యేవరకు సినిమాలకు దూరంగా ఉండబోతున్నట్లు వెల్లడించాడు. అజిత్?కు కారు రేసింగ్ అంటే చాలా ఇష్టమన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే 'అజిత్ కుమార్ రేసింగ్' అనే పేరుతో ఒక టీంను ఏర్పాటు చేశాడు. అయితే అజిత్ ప్రాక్టీస్ చేస్తున్న కార్ రేస్ ఈ నెల జనవరి 12న ప్రారం భం కానుంది. దుబాయ్ వేదికగా జరుగనున్న ఈ రేసింగ్ పోటీలు రెండు రోజులు జరుగనుం డగా.. దీనికోసం డై అండ్ నైట్ శ్రమిస్తున్నాడు. ఇటీవలే ప్రాక్టీస్ రేస్‌లో భాగంగా అజిత్ నడుపు తున్న కారు యాక్సిడెంట్ కూడా అయ్యింది. ఈ ప్రమాదంలో కారు బాగా దెబ్బతిన్నప్పటికీ అజి త్‌కి ఎటువంటి గాయాలు కాకుండా బయట పడ్డాడు. అయితే ఈ రేసు రేపు జరుగతు ండగా..తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఒక కారు రేసింగ్ టీం ఓనర్‌గా ఉన్న నేను రేసింగ్ సీజన్ మొదలయ్యే వరకు ఎలాంటి సినిమా కాంట్రాక్ట్‌పై సంతకం చేయనని చెప్పారు. అక్టోబర్ నుంచి మార్చి వరకు నటించాలనేది ప్లాన్ అని.. ఇప్పుడు తాను డ్రైవర్‌గానే కాకుండా టీమ్ ఓనర్ గా కూడా రేసింగ్ టీంలో భాగమవ్వాలని భావిస్తున్నట్లు అందుకే రేసింగ్ పోటీలు పూర్తయ్యేవరకు సినిమాలకు దూరంగా ఉండబోతున్నట్లు వెల్లడించాడు.అజిత్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తు తం ఆయన విడా ముయార్చి సినిమాతో పాటు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాలో నటిస్తున్నాడు. విడా ముయార్చి సంక్రాంతి రాబోతున్నట్లు ప్రకటించి కొన్ని కారణాల వలన వాయిదా పడింది.


# ఉత్తరాదినా ట్యాలెంటెడ్ సాయిపల్లవి హవా

ఒక గొప్ప నటి లేదా ప్రతిభావనికి గుర్తింపు రావడం కష్టమేమీ కాదు. అది థియేట్రికల్ రిలీజ్ లేదా ఓటీటీ సినిమా.. ఫార్మాట్ ఏదైనా కానీ ప్రతిభను గుర్తించేందుకు ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రజలు వేచి చూస్తున్నారు. ఇంతకుముందులా ఉత్తరాది దక్షిణాది అనే విభేధం లేదు. నార్త్ ఆడియెన్ దక్షిణాది సినిమాలకు ప్రాంతీయ స్టార్లకు బ్రహ్మరథం పడుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. దేశంలో మంచి కంటెంట్ తో సినిమాలు వస్తే చూసేందుకు ప్రాంతీయ విభేధం లేనే లేదు. ఆహాలో ఇండియన్ డ్యాన్సింగ్ ఫైట్..! ఇలాంటి ఒరవడిలోనే సాయిపల్లవి నటించిన ఓ చిత్రం ఓటీటీలోను హవా సాగిస్తోంది. దాదాపు ఐదారేళ్ల క్రితం రిలీజైన ఈ చిత్రంలో సాయిపల్లవితో పాటు, ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రధారిగా నటించాడు. అథిరన్ అనేది టైటిల్. ఇది థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కగా, ఇందులో ఫహద్, సాయిపల్లవి నటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆ ఇద్దరి నటనా గూస్ బంప్స్ తెచ్చిందన్న ప్రశంసలు దక్కాయి. మరోవైపు ఈ సినిమా గ్రిప్పింగ్ కథాంశం, దర్శకుడి పనితనం వెరసి అప్పట్లో మంచి విజయం అందుకుంది. ఈ మలయాళ చిత్రం ఓటీటీలో గొప్ప ఆదరణ దక్కించుకుంటోంది. ఇది చార్టులలో అగ్రస్థానంలో నిలిచింది. మలయాళ చిత్రాలు దేశవ్యాప్తంగా వేవ్స్ క్రియేట్ చేయడం ఇప్పుడే ప్రారంభం కాలేదు. చాలా సినిమాలు జాతీయ స్థాయిలో గొప్ప ప్రశంసలు దక్కించుకున్నాయి. ఇప్పుడు అదే కేటగిరీలో సాయిపల్లవి సినిమా చేరడం ఆసక్తిని కలిగించేదే. సాయిపల్లవి తదుపరి రామాయణం లాంటి భారీ కళాఖండంలో నటిస్తోంది.


# సినిమా అంతా నవ్వులే



'ఇది నా 76వ సినిమా. అనిల్ రావి పూడి వండర్‌ఫుల్ స్క్రిప్ట్ ఇచ్చారు. సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. నా అభిమానులు నన్నెలా చూడాలని కోరుకుంటారో.. ఇందులో అలా కనిపిస్తా. అనిల్ ప్రతిసీన్ అద్భుతంగా తీశాడు. సినిమా అంతా నవ్వులే ఉం టాయి. నిర్మాతలు చాలా హ్యాపీగా ఉ న్నారు. పనిచేసిన వారంతా ప్రాణం పెట్టి పనిచేశారు. సంక్రాంతికి వస్తు న్నాం.. మీరంతా ఫ్యామిలీలతో రావా లి. మామూలుగా ఉండదు ఎంజాయి మెంట్.' అని అగ్ర హీరో వెంకటేశ్ అన్నారు. ఆయన కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్‌రాజు, శిరీష్ నిర్మించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో 'సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్‌బస్టర్ మ్యూజికల్ నైట్ ఈవెంట్'ని మేకర్స్ గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడారు. 'సంక్రాంతికి వస్తు న్నాం' మీరంతా కొత్తగా ఫీలయ్యే కామెడీ ఫిల్మ్. చాలా డిఫరెంట్‌గా ట్రైచేశాను. నా ఏడు సినిమా లు హిట్స్ చేశారు. ఇప్పుడు ఎనిమిదో సినిమాతో వస్తున్నా. ఇది నా కెరీర్‌లో బెస్ట్ ఎంటైర్టైనర్. మరో బ్లాక్‌బస్టర్ పక్కా. వెంకటేశ్ ఒక టీచర్‌లా, ఒక ఫ్రెండ్‌లా, సడన్‌గా స్టూడెంట్‌లా, మరోవైపు పెద్దమనిషిలా అనిపిస్తారు. ఒక వ్యక్తిలో ఇన్ని క్వాలిటీస్ వుండటం నాట్ ఏ జోక్. వెంకటేష్ గారితోపాటు పనిచేసిన అందరూ నాకు ఎనర్జీనిచ్చి ముందుకు నడిపించారు. జనవరి 14న మిస్ అవ్వద్దు. హిస్టరీలో వెంకీసార్ ఫ్యామిలీ నేపథ్యంలో వచ్చిన ప్రతి సినిమా బ్లాక్‌బస్టరే. ఇదీ అంతే..' అని అనిల్ రావిపూడి నమ్మకం వెలిబుచ్చారు. బ్లాక్‌బస్టర్ ఆన్‌ది వే.. అంటూ దిల్‌రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా చిత్ర యూనిట్ మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మళ్లీ వార్తల్లోకి రాజ్ తరుణ్ మాజీ ప్రేయసి



రాజ్ తరుణ్ తనతో పదకొండేళ్లు సహజీవనం చేసి, వాడుకొని వదిలేసాడంటూ లావణ్య అనే యువతి పోలీసులను ఆశ్రయించింది. తనను నమ్మించి మోసం చేశాడని, ఇప్పుడు మాల్వీ మల్హోత్రా అనే హీరోయిన్ తో ప్రేమాయణం సాగిస్తున్నాడని ఆరోపిస్తూ కేసు పెట్టింది. కొన్నాళ్ళపాటు ఇదే వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా నడిచింది. ఏమైందో ఏమో కానీ ఆ తర్వాత అంతా సైలెంట్ అయిపోయింది. అయితే ఉన్నట్టుండి ఇప్పుడు మరోసారి ఈ వివాదం వార్తల్లోకి వచ్చింది. 'జైలర్–2'ని కమల్ ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారా? కొన్నాళ్ళుగా మీడియా ముందు కనిపించని లావణ్య.. సెకండ్ ఇన్నింగ్స్ తో వస్తున్నానంటూ సోషల్ మీడియా వేదికగా పెట్టిన ఒక పోస్ట్ సంచలనంగా మారింది. ఈసారి మస్తాన్ సాయికి మూడిందని, అతని వ్యవహారాలన్నీ బయటపెడతానని తెలిపింది. ఇది లైంగిక వేధింపులు, డ్రగ్స్ అలాగే మనీకి సంబంధించిన స్టోరీ అని చెప్పింది. సోమవారం ఉదయానికి మస్తాన్ సాయి మొదటి వీడియోతోనే పని మొదలు పెడతానని పేర్కొంది. ఈ సందర్భంగా మీడియాకి కృతజ్ఞతలు తెలిపింది. స్టార్ హీరోయిన్‌కు ఇదే చిట్ట చివరి ఛాన్స్ రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకున్నాడని, గర్భవతిని చేసి అబార్షన్ చేయించుకునేలా ఒత్తిడి తీసుకొచ్చాడని లావణ్య గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. తనకు వదిలేసి హీరోయిన్ మాల్వీ మల్హోత్రాతో డేటింగ్ మొదలు పెట్టాడని పోలీసులకు తెలిపింది. కానీ మస్తాన్ సాయి అనే యువకుడితో లావణ్య ప్రేమాయణం సాగిస్తూ తనను మోసం చేసిందని రాజ్ తరుణ్ ఆరోపించారు. ఆ సమయంలో లావణ్యతో పాటుగా మస్తాన్ సాయి కూడా కొన్ని మీడియా చర్చల్లో పాల్గొన్నాడు. అలాంటిది ఇప్పుడు అతని భాగోతాలను బయట పెడతానని లావణ్య చెప్పడం గమనార్హం. ఏదేమైనా లావణ్య పోస్టులో రాజ్ తరుణ్ వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ప్రీతి జింతా ఇకపోతే రాజ్ తరుణ్ – లావణ్య ఇద్దరూ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ.. కేసులు పెట్టుకొని పోలీసుల విచారణ ఎదుర్కొన్నారు. మాల్వీ మల్హోత్రా సైతం లావణ్య మీద కేసు పెట్టింది. తనపై నిరాధారమైన ఆరోపణలు చేసి తన ప్రతిష్టకు భంగం కలిగిస్తోందని పేర్కొంది. ఆ తర్వాత రాజ్ తరుణ్ – మాల్వీ వాట్సాప్ చాట్ లీక్ అవ్వడం, ఇద్దరూ హోటల్ లో ఉండగా లావణ్య వెళ్లి గొడవ చేయడం.. ఇలా అనేక విషయాలు జరిగాయి. ఆ సమయంలో మీడియాలో, సోషల్ మీడియాలో ఈ వ్యవహారం హాట్ టాపిక్ గా నడిచింది. వివాదం నెలకొన్న టైములోనే రాజ్ తరుణ్ నటించిన మూడు సినిమాలు రిలీజ్ అయ్యాయి. మాల్వీ మల్హోత్రాతో కలిసి నటించిన 'తిరగబడరసామీ'తో పాటుగా 'పురుషోత్తముడు', 'భలే ఉన్నాడే' చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. కాంట్రవర్సీ కారణంగా కొంతమేర పబ్లిసిటీ దొరికింది కానీ, ఈ సినిమాలు థియేటర్లలో పెద్దగా ఆడలేదు. ప్రస్తుతం రాజ్ తరుణ్ "పాంచ్ మినార్" అనే చిత్రంలో నటిస్తున్నాడు.

# ఉత్తరాదినా ట్యాలెంటెడ్ సాయిపల్లవి హవా



ఒక గొప్ప నటి లేదా ప్రతిభావనికి గుర్తింపు రావడం కష్టమేమీ కాదు. అది థియేట్రికల్ రిలీజ్ లేదా ఓటీటీ సినిమా.. ఫార్మాట్ ఏదైనా కానీ ప్రతిభను గుర్తించేందుకు ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రజలు వేచి చూస్తున్నారు. ఇంతకుముందులా ఉత్తరాది దక్షిణాది అనే విభేధం లేదు. నార్త్ ఆడియెన్ దక్షిణాది సినిమాలకు ప్రాంతీయ స్టార్లకు బ్రహ్మరథం పడుతున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. దేశంలో మంచి కంటెంట్ తో సినిమాలు వస్తే చూసేందుకు ప్రాంతీయ విభేధం లేనే లేదు. ఆహాలో ఇండియన్ డ్యాన్సింగ్ ఫైట్..! ఇలాంటి ఒరవడిలోనే సాయిపల్లవి నటించిన ఓ చిత్రం ఓటీటీలోను హవా సాగిస్తోంది. దాదాపు ఐదారేళ్ల క్రితం రిలీజైన ఈ చిత్రంలో సాయిపల్లవితో పాటు, ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రధారిగా నటించాడు. అథిరన్ అనేది టైటిల్. ఇది థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కగా, ఇందులో ఫహద్, సాయిపల్లవి నటనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆ ఇద్దరి నటనా గూస్ బంప్స్ తెచ్చిందన్న ప్రశంసలు దక్కాయి. మరోవైపు ఈ సినిమా గ్రిప్పింగ్ కథాంశం, దర్శకుడి పనితనం వెరసి అప్పట్లో మంచి విజయం అందుకుంది. ఈ మలయాళ చిత్రం ఓటీటీలో గొప్ప ఆదరణ దక్కించుకుంటోంది. ఇది చార్టులలో అగ్రస్థానంలో నిలిచింది. మలయాళ చిత్రాలు దేశవ్యాప్తంగా వేవ్స్ క్రియేట్ చేయడం ఇప్పుడే ప్రారంభం కాలేదు. చాలా సినిమాలు జాతీయ స్థాయిలో గొప్ప ప్రశంసలు దక్కించుకున్నాయి. ఇప్పుడు అదే కేటగిరీలో సాయిపల్లవి సినిమా చేరడం ఆసక్తిని కలిగించేదే. సాయిపల్లవి తదుపరి రామాయణం లాంటి భారీ కళాఖండంలో నటిస్తోంది. ఆ సినిమా రిలీజ్ కాకుండానే తనకు ఉత్తరాదినా మంచి గుర్తింపు తెచ్చింది ఈ థ్రిల్లర్ మూవీ. ఈ సినిమా కథ ఆటిస్టిక్ రోగి విషయంలో పనిచేసే మానసిక వైద్యుడి చుట్టూ తిరుగుతుంది. సినిమా ఆద్యంతం రకరకాల గందరగోళ సమస్యలను టచ్ చేస్తూ క్లైమాక్స్ లో అద్భుతం అనిపిస్తుంది. అంత గ్రిప్పింగ్ గా ఈ సినిమాని తెరకెక్కించారు. అతుల్ కులకర్ణి, శాంతి కృష్ణ, సుదేవ్ నాయర్ వంటి ప్రతిభావంతులు తమ పాత్రల్లో జీవించారు. ఇప్పుడు ఉత్తరాది వారిని ఇది అలరిస్తోంది. హాట్‌స్టార్‌లో అత్యధికంగా ప్రసారం అయిన చిత్రాలలో అగ్రస్థానంలో ఉంది.

# చావైనా బతుకైనా ఇండస్ట్రీలో!



మెగాస్టార్ చిరంజీవి వారసత్వంతో రామ్ చరణ్ తెరంగేట్రం చేసి నేడు గ్లోబల్ స్టార్ గా నీరాజనాలు అందుకుటు న్నాడు. తండ్రి పెద్ద స్టార్ అయినా ? ఆ ఇమేజ్ ఎక్కడా తనపై పడకుండా తనని తాను స్టార్ గా తీర్చిదిద్దుకున్నాడు. అందుకోసం చరణ్ ఎంతో కష్టపడ్డాడు. కెరీర్ లో అంచలంచెలుగా ఎదిగాడు. నేడు చరణ్ ఇమేజ్ పాన్ ఇండియాని దాటి గ్లోబల్ స్థాయికి చేరింది. ఎలా ఉండేది అని ఎప్పుడైనా ఆలోచించారా? ఆ విషయాన్ని నటసింహ బాలకృష్ణ అన్ స్టాపబుల్ షోలో నేరుగా చరణ్ నే అడిగారు. అందుకు చరణ్ చెప్పిన సమాధానం తెలిస్తే సినిమాల్ని ఎంతగా ప్రేమించాడు అన్నది అర్థమవుతుంది. చావైనా బ్రతుకైనా ఇండస్ట్రీలోనేనని ఒక్క ముక్కతో తాను ఎంతగా సినిమాల్ని ఆరాదిస్తున్నాడు అన్నది అర్థమైంది. చరణ్ చిన్న నాటి నుంచి సినిమా వాతావరణంలోనే పెరిగాడు.

కానీ ఆ ప్రభావం చరణ్ పై పడకుండా మాత్రం చిరంజీవి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. చిన్న వయసులో చరణ్ ని సినిమా షూటింగ్ లకు చిరంజీవి పెద్దగా తీసుకెళ్లే వారు కాదు. చాలా అరుదుగానే అలాంటి సన్నివేశాలు చోటు చేసుకునేవి. చరణ్ కి షూటింగ్ చూడాలని మనసులో ఉన్నా? తండ్రికి భయపడి అడిగేవారు కాదు. కానీ నేడు తండ్రినే మించిన తనయుడిగా ఎదిగారు. షూటింగ్ ల పేరుతో ప్రపంచంలో ఉన్న అందాలన్నింటిని ఆస్వాది స్తున్నాడు. ఇటీవలే రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో చరణ్ 16వ చిత్రం సెట్స్ లో ఉంది. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తి చేసారు. తదుపరి షెడ్యూల్ కు రామ్ చరణ్ రెడీ అవుతున్నాడు. ఈ చిత్రాన్ని ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు.

# డాకు మహరాజ్.. బాక్సాఫీస్ టార్గెట్ ఎంత?



పలు విజయవంతమైన సినిమాల తరువాత బాలయ్య నటిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్టైనర్ పట్ల ప్రేక్షకుల ఆసక్తి ట్రైలర్ అనంతరం మరింత పెరిగింది. నట సింహం నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటించిన డాకు మహరాజ్ సినిమా సంక్రాంతి పండుగ సందర్భంగా భారీ అంచనాల మధ్య విడుదలకు సిద్ధమవుతోంది. బాలయ్య ఫ్యాన్స్ తో పాటు టాలీవుడ్ మాస్ సినీ ప్రేమికుల్లో కూడా ఈ సినిమాపై మంచి ఆసక్తి నెలకొంది. పలు విజయ వంతమైన సినిమాల తరువాత బాలయ్య నటిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్టైనర్ పట్ల ప్రేక్షకుల ఆసక్తి ట్రైలర్ అనంతరం మరింత పెరిగింది. వివిధ సెంటర్లలో మంచి బిజినెస్‌తో ఈ సినిమా బాలయ్య కెరీర్‌లోనే అతి పెద్ద ప్రీ రిలీజ్ బిజినెస్‌గా నిలిచింది. మొత్తం మీద డాకు మహరాజ్ 80.70 కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ బిజినెస్‌ను సాధించి, స్టార్ పవర్‌ను మరోసారి రుజువు చేసింది. తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాకుండా, ఇతర రాష్ట్రాలు, ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ సినిమాపై మంచి క్రేజ్ ఉంది. సంక్రాంతి సీజన్‌లో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, బాలయ్య గత చిత్రాల హిట్ ఫామ్ ఈ సినిమాకు కూడా మంచి ఓపెనింగ్స్‌ను తీసుకువస్తుందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 82 కోట్ల షేర్‌ను అందుకుంటే, బాలయ్య కెరీర్‌లోనే హైయెస్ట్ షేర్ సాధించిన చిత్రంగా నిలుస్తుంది. ఇది కాకుండా, డాకు మహరాజ్ బాలయ్యకు మరో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందించబో తోందని మేకర్స్ ఆశిస్తున్నారు. సినిమా విడుదల తరువాత వసూళ్లతో పాటు ఫ్యాన్స్ నుండి వచ్చే స్పందన కూడా సినిమా విజయాన్ని నిర్ధారిస్తుంది. శక్తివంతమైన కథ, బాలయ్య స్టైల్ యాక్షన్, మాస్ ఎలిమెంట్స్ ఈ సినిమాను బాక్సాఫీస్ వద్ద మరింత బలంగా నిలబెడతాయని భావిస్తున్నారు. ముఖ్యంగా సీడెడ్, నైజాం వంటి ప్రాంతాల్లో మంచి వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది.